# ఉపాధి

-కొలనుపాక మురళీధరరావు

"సార్.. సార్.. కాలింగ్ బెల్లు నొక్కి మళ్ళీ సార్ అని పిలుస్తున్నారెవరో.

ఇంత పొదున్నే ఎవరొచ్చారబ్బా అనుకుంటూండ గానే

"సార్ ఏమైనా పనివుంటె చెప్పండ్రి" బయటనే నిలబడి అడిగాడు సుధాకర్‌ను.

"ఏంలేదు, దర్జాగా బెల్‌కొట్టి మరీ అడుగుతున్నా వేంటి" కసురుకున్నాడు.

ఉదయం తొమ్మిది అవుతోంది. పల్లెలో పని దొరకడం కష్టమైంది. ట్రాక్టర్లు వచ్చినప్పటి నుంచి నాగళ్ళు, ఎడ్ల అవసరం తీరింది. కరెంటు మోటర్లు వచ్చినప్పటి నుంచి మోటలు కొట్టడం మోటు అయింది. ఈ మధ్య బ్యాంకు వాళ్ళు వ్యవసాయ అభివృద్ధి కొరకు అప్పులిస్తున్నారు. పెద్ద భూస్వాములు తూర్పారపట్టే మిషన్లు, హార్వెస్ట్ మిషన్లు, వేరుశనక్కాయలు వలిచే మిషన్లు తెస్తున్రు. ఇంక మిల్లులొచ్చి వడ్లు దంచడం బందైంది. కూలినాలి చేసుకోవాలంటే బస్తీలకు పోవల్సిందే. పొద్దుగల్ల టిఫిన్‌లో అన్నం, పచ్చడి, ఇంకా ఏదైన పులుసు పోసుకుని స్టీరింగ్ ఆటోలు కొందరు, మరికొందరు సైకిళ్ళ మీద ఆడోళ్ళను కూర్చుండబెట్టుకుని అడ్డా దగ్గరికి జమ అవుతరు.

గుంపులు గుంపులు నిలబడి ఆత్రంగ ఎదిరి చూస్తరు. పూటకూలైనా దొరికితే చాలనుకొనేవారు కొందరైతే ఏమేస్త్రీ అండబట్టుకొని బిల్డర్స్ పనిలోకి చేరుతారు. అయితే మేస్త్రీ వారినికి ఒకరోజు లెక్కచేసి తన కమీషను మనిషికి ముప్పై నుంచి నలుబై రూపాయలు దొబ్బుతడు. కొంతమంది స్వతంత్రంగ గుత్తపట్టి రెండు రోజుల పని దినం నరలో చేసుకొని మిగత అరదినం చిన్న చిన్న పన్లు అందుకుంటరు. ఇది కొంచం వాళ్ళకు లాభదాయకమే. అయితే రోజూ పని దొరకదు మరి.

లచుమయ్య, లచుమయ్య మొగుడు పెళ్ళాలు ఒకే దగ్గర పనిచేయాలనుకుంటరు. మొదటి రోజుల్లో మేస్త్రీ కింద పనిచేస్తే రోజుకు నూటయాబై తీసుకొని తన చేతిలో నూరుపెట్టేటోడు. ఆడోళ్ళకాడ ఇరువై రూపాయలు దొబ్బుతడు. ఇదేంది అంటే నీకు నేను రోజూ పని ఇప్పించినందుక్కు, ఎదురు మాట్లాడితే ఇంగ ఇంతే సంగతులు. ఆరోజు ఆయనకాడ ఆఖరు.

అందుకే లచుమయ్య తెలివిగ ఆలోచించి ఎనిమిది గంటలకే చుట్టుపక్కల పనుల గురించి ఆరా తీస్తడు. రెండు మూడు రోజులు ఇంటి యజమాన్ల దగ్గర లేదా అపార్టుమెంటు వాచ్‌మన్లతో దోస్తీ చేసుకొని వాళ్ళకు తన సెల్‌ఫోను నంబరిచ్చినప్పటికి మళ్ళీ గుర్తుచేస్తడు.

'సార్ పని ఉంటే చెప్పండ్రి." ఆఫీసులో కూర్చుని పని చేసుకుంటున్న శ్రీధర్‌తో.

## ప్రగతి

నిర్జన ప్రదేశంలో గర్జనలు
సూర్యాస్తమయంలో సుప్రభాతం
శిశిరంలో వసంత రాగం
గ్రీష్మంలో మలయ మారుతం
పట్టువస్త్రాలు ధరించిన నేతగాడు
అర్ధాకలి తెలియని జీతగాడు
పంక్తి భోజనంలో పేదవాడు
బడిలో బాలకార్మికుడూనూ...
అయినా ఏమిటీ అబద్ధాలు...?
అసందర్భ ప్రేలాపనలు...!
నిజం ఇది దేశ ప్రగతి

## పతాకం

హాలాలు పొలాలు దున్నుతున్నా...
నదీనదాలు ప్రవహిస్తున్నా
యంత్రాల ఘోష వినిపిస్తున్నా
సాంకేతికతను స్వాగతిస్తున్నా
అక్షరాస్యత అంబరాన్ని చుంబిస్తున్నా
అంతరిక్ష అవధుల్ని అధిరోహించినా...
ఎందుకీ త్రివర్ణ పతాకపు నీరసపు వీచికలు..?

-అనిల్ కుమార్ సోమయాజులు

"ఏం పని చేస్తవ్?"

"అన్ని పన్లు చేస్త. చెట్లుకొడ్త, బాత్రూంలు కడుకుత, ఇంగ ఇల్లు సుబ్బరంగ చెత్తా చెదారం లేకుండా..."

"కూలి ఎంత?"

"మొగమనిషి నూటయాభై, ఆడకూలి నూరు రూపాయలు"

"ఇద్దరు చేసే పని లేదయ్యా-"

"అది కాదూ సార్, ఒకళ్ళు ఊడిస్తే మరొకరు ఎత్తిపోస్తరు. ఒకరు చెట్లు కొడితె కిందపడ్డ కొమ్మలు, ఆకులు బయటేస్తరు. ముగ్గురి కష్టం ఇద్దరం చేస్తం సార్"

"రెండు వందలిస్తా. కొబ్బరి చెట్లు రెండు కొట్టాలి. మిద్దెమీద చెత్తా చెదారం సాఫ్ చేయాలి. బాత్రూంలు ఆసిడ్‌పోసి కండగాలి" తెలుసా.

"ఇంత పనికి రెండొందలిస్తారా. బాత్రూం కడ్గినందుకు ఒక్కొక్కదానికి రెండొందల యాబై తీసుకుంటార్ సారూ."

"నీ ఇష్టం మరి" బెట్టుగ బేరం చేసాడు శ్రీధర్.

"ఏందీ సార్, రెండు రోజుల పని సార్, ఐదొందలు ఇవ్వండి"

"నేను, మా ఆడది పనిచేస్తం. మీరు చెప్పిన పని అంతా చేసినంతనే మాకు పైసలివ్వండి." తాను పూటకూలిగద బెట్టుకు పోతే పొట్టగడవదు.

"మూడొందలు ఇస్త అంత పని అయిన తరువాత. మీరు ఎంతసేపైనా చేయండి. నాకు పని పూర్తికావాలి. నాకు నచ్చినట్టు చేస్తే పైసలిస్తా తెల్సిందా?" పదిరోజుల్లో తమ యింట్లో కార్యముంది ఒక్కొక్కటి పూర్తిచేసుకుంటేగాా తెమలదు. తనకు సెలవులు కూడా ఎక్కువ లేవు. రెండు రోజుల ముందు పెట్టుకుంటే తమ కార్యానికి సరిపోతుందనుకొన్నాడు శ్రీధర్.

రంచనుగా పది గంటలకు మొదలు పెట్టిన్రు. కొబ్బరి చెట్టుకు దండంపెట్టి ఒక గంటలో జాగ్రత్తగ కొట్టి దూరంగ మొద్దులు వేసిన తరువాత మరొక కొబ్బరి చెట్టుకొడ్తున్నడు జాగ్రత్తగా కరెంటు వైర్ల మీద, పక్కింట్లో కప్పుమీద పడకుండ గట్టిగ తాళ్ళతో కట్టి చాకచక్యంగా పూర్తిచేశారు.

అప్పటి వరకు భయంతో ఉన్న శ్రీధర్ తెరిపి పడుతూ, "కొంచెం జాగ్రత్తగా చేయి మిగతా పని" అన్నాడు వాళ్ళతో.

"ఎదుటి మనిషిని నమ్మాలి సార్. మీ పని మీరు చూసుకోండి. మొత్తం పని అయిన తరువాతనే

## పుస్తక సమీక్ష

ఉతికి ఆరేయటం
పిండి పారేయటం
అనేవి మానేయటం
అంతా భేష్ అనేయటం

## అపార్ట్‌మెంటు

భద్రతకు
భోషాణం
కాని బ్రతుక్కే
పాషాణం

## దేహాలు

వయస్సులో
ఎగిరెగిరి పడే
ఉలిపిరి
కాగితాలు!
వార్థక్యంలో
మూతిగట్టి
మూల పడేసిన
పాత గోతాలు.

## స్నేహితురాలు

ప్రతి క్షణం
ఆపేక్షతో
తక్షణం
చదవాలనిపించే
తీపి జ్ఞాపకాల
పేజీ!

## చివరకు జరిగేది

చెడుకు
రోగం!
మంచికి
యోగం

-వెలివల సాంబశివరావు

కథా నిలయం శ్రీకాకుళం

## మరువకు

అణుక్షణం వాత్సల్యాన్ని పంచే అమ్మను మరువకు
ఆదరాభిమానాలు చూపే నాన్నను మరువకు
అభివృద్ధికి బాటలువేసే గురువును మరువకు
ఆత్మీయతలు పంచిన స్నేహితుడిని మరువకు
అనురాగ బంధాన్ని పెంపొందించే ఆలిని మరువకు
ఆదుకొనేందుకు వెనుకాడని బంధువుని మరువకు
అన్నిటా నేనున్నానని ముందుకొచ్చే అతిథిని మరువకు
ఆపదలో ఆదుకొనే ఇష్టదైవాన్ని మరువకు
అభిమానంతో శ్రేయస్సును కోరే శ్రేయోభిలాషిని
మరువకు / ఆరాధన భావంతో అభివృద్ధిని
కాంక్షించే ఆప్తమిత్రున్ని మరువకు

## దగుల్బా 'జీవి'

సత్కర్మలు విడనాడి / దుష్కర్మలు చేపట్టి
దౌర్జన్యమే సాధనముగా/ధనార్జనే పరమావధిగా
నీతి నియమాలను ప్రక్కనపెట్టి
నిజాయితీని తరిమికొట్టి
నికృష్ట పదజాలాన్ని ఎంచుకొని
నిర్లజ్జను పెంచుకుని/నిత్యకృత్యాలతో తేలుమునుగు
నీవే... దగుల్బా 'జీవి'.

## యేల

సంస్కారం లేనివానికి చదువేల
అభిమానం లేనివానికి ఆరాధన యేల
రసహృదయం లేనివానికి కవిత్వమేల
త్యాగము లేనివానికి ధనమున్న లాభమేల
ఆత్మశుద్ధి లేనివానికి ఆచారమదియేల?

## పుష్పాంజలి

మండుటెండలో / మామిడాకుల నీడలో
మంచుతెరలలో / మల్లెతీగ జాడలో
అలరించే స్వాగతాంజలి/కొనియాడే పుష్పాంజలి

## ఆచరణలోకి వస్తే...

సంస్కారం లేని / నమస్కారం ఎందుకు?
ఆశయం లేని / ఆలోచన ఎందుకు?
దానం లేని / ధనం ఎందుకు?
తాళం లేని / రాగం ఎందుకు?
మనసు లేని / ప్రేమ ఎందుకు?

-శివాజీ పట్నాయక్

పైకమియ్యండి." చెత్తా చెదారం పారతో సరిచేస్తూ లచ్చుమ్మ నెత్తికి ఎత్తుతుంటే ఎదురుగ ఉన్న మైదానంలో ఒక మూలకు మునిసిపాలిటీ ట్రాక్టరు చెత్త తీసుకు పోయేకాడ ఏసినం. అని కూడ చెప్పిన లచ్చుమయ్యతో–

"నేను బయటకు పోయివస్త. గుత్తకిచ్చాను గదా అత్తరబుత్తర పని చేయొద్దు" అని హెచ్చరించాడు శ్రీధర్.

"మీకెందుకు సార్. పని అయిన తరువాత ఇంటికి పోతం. ఒకసారి ఒప్పుకున్న తరువాత పని ఒదిలిపెట్టి పోము సార్. మమ్మల్ని నమ్మండ్రి.'' ఇద్దరూ ఒకేసారన్నారు నిజాయితీ కనిపిస్తున్న కళ్ళతో.

ఆరు గంటలైంది. చీకటి పడుతోంది. రాత్రి కాలం, అమావాస్య రోజులు. అయినా పట్టణంలో అమాస, పున్నమి ఎవరు చూస్తున్రు గనుక. లైట్ల ఎలుతురు ఉంటే అన్ని పన్లు చేసుకోవచ్చు. ఇంగ దాదాపు పని అయిపోయినట్లే. సారు ఇంక రానట్టుంది. ఒక అరగంటలో మొత్తం పని ఖతం. అద్దం మాద్రిగ చేసినం" అని తమలో తామె అనుకుంటూ చేతులు, కాళ్ళు బోరింగు దగ్గర కడుక్కున్నారు.

రాత్రి ఏడు గంటలకు శ్రీధర్ ఇంటికి వచ్చాడు. "అంతా చేసిండ్రా? ఏమో అనుకున్నాను. బాగా చేసిన్రే" తృప్తిపడ్డట్టు మొగం కనబడుతోంది.

ఇంటి ఓనరు కదా బయట పడకుండా, "ఇంకా బాత్రూంలు కడగలేదు" అన్నాడు.

"మీరు మాట్లాడుకోలేదు గదసార్"

''రాత్రి ఎనిమిది అయింది. ఇప్పుడేం కడుగతరులే" అంది లోపల్నించి మరో మేడం.

"ఇంకేమైన పని ఉంటే రేపు చేస్తం. పొద్దుట్నించీ ఈడనే ఉన్నాం. పిల్లలు ఏడుస్తుండొచ్చు. ఇంగ బువ్వ వండుకోవాలి ఇంట్కిపోయి" అంది లచ్చుమమ్మ.

"ఏవండీ ఒకసారి లోపలికి వచ్చిపోండి" మేడం శ్రీధర్ను పిలిచింది.

"ఎల్లుండి వీళ్ళను ఫంక్షనులో పనికి రమ్మంటే పోలా. తెల్సినోళ్ళు, శుభ్రంగా చేస్తున్నారు" అంది.

"అడిగి చూద్దాం. మరి కులమేందో, తలమేందో. ఇంట్లోకి రమ్మంటే ఏవైనా పోతె మళ్ళీ తలనొప్పి" అన్నాడు ఆలోచనగా.

"మీరు అడిగి చూడండి. చూడబోతే మంచోళ్ళు మాదిరిగ ఉన్నారు. పనితీరు బాగుంది"

"సారు ఇంట్కి పోవాలి. రేత్రైంది" బయటనుండి

కేకేశాడు లచ్చుమయ్య.

"ఆ వస్తున్నా.." అంటూ "మా ఇంట్లో ఫంక్షనుంది. రోజుకు రెండొందలు ఇద్దరికి కల్పిస్తా, వస్తారా?"

"ఈరోజు పనికి మూడొందలు సంతోషంగ ఇస్తున్న తీస్కో. మరి ఫంక్షన్కు రెండు రోజులకు కల్సి నాల్గు వందలిస్త, నీ ఇష్టం" అన్నాడు.

"కుదరదు సార్. మీకైతే ఆఖర్కి ఆరొందలకు చేస్తం. పొద్దునే రావాలి. మీరందరు పొమ్మన్న దాకా ఉండాలి. పిల్లలుగలోళ్ళం. ఉన్నమారాజు మీరే అట్లా అంటే ఎట్లా సారు" అంది లచ్చుమమ్మ.

"చివరిసారిగా ఐదొందలు ఇస్త బువ్వ పెడుత. టీ, టిఫిన్ కూడా. పొద్దున్నే ఏడు గంటలకి రావాలి. రాత్రి ఎనిమిది గంటల దాకా ఉండాలి" అన్నాడు శ్రీధర్.

"కష్టం చూసి మీరే ఇవ్వండి. ఆరొందలు చేసుకోండి"

భార్యవైపు చూశాడు శ్రీధర్. సరే అన్నట్లు సైగ చేసింది.

మొగుడివైపు చూసింది లచ్చుమమ్మ. సరే అన్నట్టు ఇద్దరు తలూపిన్రు.

"అమ్మా అయ్యగార్ది ఓ ప్యాంటు, నీ పాత చీర ఇవ్వండమ్మా. ఫంక్షన్కు గీ గుడ్డల్తో వస్తే మీకే బాగుండదమ్మా"

"రేపు రాడి చూద్దాంలే" అంది సువర్చల శ్రీధర్ భార్య.

"మర్చిపోకురి, రేపు పొద్దుగల్ల వస్తం. మా సెల్ నంబరు నోటు చేసుకోండి సార్" అంటూ సెల్ నెంబర్ చెప్పాడు లచ్చుమయ్య.

ఇట్లాగే గుత్తగ చిన్న చిన్న పన్లు చేసుకుంటూ పోతే గుత్తేదారు కావచ్చు. మేస్త్రీకిచ్చే కమీషను మామూళ్ళు మిగిల్తవి అనుకుంటూ గడియారం చూసుకుంటే అప్పుడే రాత్రి ఎనిమిదిన్నర అయింది. ముసల్ది పిల్లలకు ఉడికేసిందో, లేదో పెళ్ళాన్ని సైకిలెక్కించుకొని గుడిసే ముఖం పట్టిండ్రు ఆ ఆలుమగలు

"ఉన్నాయిలే మంచిరోజులు ముందు ముందున" దూరాన ఎక్కడి నుంచో ఘంటసాలగారి కమ్మని ఆశాపూరితమైన పాట వినవస్తూంటే హుషారుగా ఈలవేసుకుంటూ

"ఆడుతు పాడుతు పనిచేస్తుంటే అలుపు సొలుపేమున్నదీ" సైకిల్ జోరు హుషారుగా సాగింది భవిష్యత్‌పై ఆశతో... ■

## ఆశ - ఆకాంక్ష

కారిన్య తిమిరపు / కారు చీకట్లోంచి.
కాలుష్యం రగిల్చిన / కాలెంత వెలుగులోంచి
అతి బీభత్సం నుంచి / అధిక నిశ్శబ్దం నుంచి
నీరవ స్తబ్ధత నుంచి/ పలు రకాల స్థితిగతుల నుంచి-
తప్పించుకోలేక... / వాటిని జీర్ణించుకోలేక...
వ్యక్తీకరణకందక / ఆర్తినొంది-
ఆర్ద్రతే కోల్పోయాను. / ఆదుస్పృహ తరుణాన
అన్నిటా ఐక్యమైన భావ కాయమా!...?
నిరుపమానమైన ఇచ్చోటికి
నిన్ను మోసుకొచ్చాను. / ఎందుకో తెలుసా...?
నా మనసు దాగున్నది నీలో
నా సర్వేంద్రియాలూ ఉన్నది నీలో
ప్రాపంచికావసరాలన్నీ నీతో
సత్సంగమైత్రీ.. నీతోనే/కాయానికి నిస్వార్థమానసం
అనుసంధానం చేద్దామనీ/అశాంతి పోద్రోలుదామనీ
ప్రశాంతత నింపుదామనీ/మానవత్వం పొదుగుదామనీ..
నిన్ను మనిషిని చేద్దామనీ.../నా ఆశ!... ఆకాంక్ష.

## ఆటా?

"కోటి విద్యలు కూటి కొరకే"
ఈ నానుడి కొంత స్వార్థమిళితం!
అడవిలోని ఎలుగు బంట్లను పట్టి,
ఊళ్ళలో ఆడించి ధనం గడించు విధమొకటి-
వృక్షపు పక్షాలు తిని, కొమ్మల్లో తిరిగే-
కోతుల్ని పట్టి ఆటల్ని నేర్పి/విత్తార్జన విధమొకటి-
పుట్టల్లో ఉన్న పన్నగాల్ని పట్టి
పళ్ళను పీకేసి- బుట్టలోన పెట్టి
బురలూది ఆడించి డబ్బులడుగు విధమొకటి-
పచ్చని చెట్టు గూడులోనున్న
పంచరంగుల చిలుకలను/ పంజరాన బంధించి తెచ్చి
జోస్యము చెప్పించి రూకలడుగు విధమొకటి-
గొఱ్ఱె పొట్టేళ్ళకు పోట్లాలలెట్టి,
కోడి పుంజుల పందాలు కట్టి,
జీవ హింసను ఆటగా మలచి
తాను వినోదాలు ఆస్వాదిస్తున్న
మనిషిదెంత స్వార్థబుద్ధి?/ మనిషి ఆనందం కోసం
అధికార దాహం / అహంకార తృప్తికై-
బలి కాబడుతున్నాయ్ ప్రకృతి జీవులు.
తాను స్వాతంత్ర్యం కోరే మనిషి
మరొక జీవి స్వేచ్ఛను హరించతగునా?

-ఆచంట హైమవతి